RNI No : APTEL/26/A3646

ఆంధ్రప్రదేశ్

# గాయత్రి న్యూస్




ప్రచురణ : గుంటూరు జిల్లా - ఆంధ్రప్రదేశ్: ఆదివారం 16-08-2026 సంపుటి : 1 సంచిక :83 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు :2/-

## 'వందేమాతరం ఆలాపన'.. సోనియాపై భాజపా విమర్శలు..

**ఖండించిన కాంగ్రెస్...**



2లో

## స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ప్రత్యేక ఆకర్షణగా ప్రధాని మోదీ



దిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి.

పేజి 2లో ▶

**80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ "బాంధనీ" తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు.**

## పీవోకేలో పరిస్థితి బాధాకరం: ఒమర్ అబ్దుల్లా




2లో

# చేతిలో జాతీయ జెండా.. గుండెల్లో బలమైన అజెండా

## ముఖ్యమంత్రి చంద్రబాబు

మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగుర వేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

- రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకల నిర్వహణ.
- జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.
- స్వాతంత్ర్య సమరంలో తెలుగు నేల తనదైన ప్రత్యేక ముద్ర వేసింది.
- త్యాగధనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యం; దేశాన్ని గొప్పగా నిర్మించడమే వారికి నిజమైన నివాళి.
- 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర' సాధన మన సమున్నత లక్ష్యం.
- "దేశం నాకేం చేసింది కాదు... దేశానికి నేనేం చేయగలను" అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి.



## ఎల్‌బ్రస్ శిఖరం ఎక్కి.. జెండా ఎగురవేసిన ఆంధ్రాపోలీస్



దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు వినూత్నంగా ఈ వేడుకల్ని నిర్వహించారు. ఐరోపా ఖండంలోనే ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్‌బ్రస్ ను శనివారం ఉదయం 8 గంటలకు (భారత కాలమానం ప్రకారం) అధిరోహించిన ఆయన.. జాతీయ జెండాను ఎగురవేశారు. దాంతోపాటు 100 మీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బందికి తన విజయాన్ని అంకితం ఇచ్చారు.

## పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభివృద్ధి సాధిద్దాం

**కసితో పనిచేద్దాం..మంత్రి నారా లోకేశ్**

● "విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి.



2లో

## కాంగ్రెస్‌ది తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం కేంద్రమంత్రి బండి సంజయ్



2లో

**పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షలాది మందితో సామూహిక వందేమాతరం గీతాలాపన చేయిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం నేతలారా.. దమ్ముంటే అడ్డుకోండని సవాల్ విసిరారు. వందేమాతరం గీతాన్ని అవమానిస్తే 3 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. చట్ట ప్రకారం వ్యవహరించే తమను మతతత్వవాదులంటారా అని మండిపడ్డారు.**

కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయేదని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య హయాంలో రూ.వందల కోట్లతో తయారుచేసిన స్మార్ట్ కార్డులన్నీ నిరుపయోగమయ్యాయని గుర్తు చేశారు. తెలంగాణలో దాదాపు 2 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తోందన్నారు. రేషన్ కార్డులపై మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. కేంద్రం ఇచ్చే బియ్యం మీకు అవసరం లేదా అని ప్రశ్నించారు.

## రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు. "ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం.



పేజి 2లో ▶

## జాతీయ పతాకం ఎగురవేసిన సీఎం విజయ్



## అగ్గిపెట్టెలో పట్టే కళారూపం.. ఆసక్తిగా తిలకించిన పవన్ దంపతులు



2లో..

**● రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులకు పవన్ వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు.**

**ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు రాష్ట్రవ్యాప్తంగా 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకు అయిన కలప కొరత సమస్య నుంచి విముక్తి కలిగించనున్నాయి.**

**రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం అందుబాటులో ఉంచారు.**

రాజమహేంద్రవరం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా హస్తకళల పరిరక్షణే లక్ష్యంగా ధవళేశ్వరంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్‌వుడ్ బ్యాంకును ఆయన ప్రారంభించారు. అనంతరం తన సతీమణి అన్నా కొణిదెలతో కలిసి ఈ బ్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల కళాకృతులను పరిశీలించారు. కళాకృతుల తయారీ, కళపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# సంపాదకీయం

## ఈసారీ కుల లెక్కలు గట్టెక్కలేవా?

జరిగిన ఘటనలను పునరావృతం చేయాలని చాలా మంది అనుకుంటారు. ఆశించినట్లుగా వాటిని పునరావృతం చేయలేరు. అయినా ప్రయత్నాలను ఆపరు. మానవ ప్రవర్తనలో దీన్ని సహజమే అనుకోవచ్చు. వైఫల్యాలను పునరావృతం చేయాలని మనం ఎవ్వరమూ అనుకోం. కానీ కులాల లెక్కింపు విషయంలో మాత్రం ఇప్పుడు ఆ ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటివరకూ అనధికారికంగా వెల్లడైన సమాచారాన్ని పరిశీలిస్తే దీన్నంత తేలికగా కొట్టేయలేం. దేశంలో మంచు అధికంగా ఉండే ప్రాంతాల్లో రెండో దశ జనాభా లెక్కల ప్రక్రియ త్వరలో ప్రారంభం అవుతోంది. అక్కడ జనాభా సంఖ్యతో పాటు ఏ కులానికి చెందిన ప్రజలు ఎందరున్నారన్న సమాచారాన్ని కూడా సేకరించాలి. సెప్టెంబరు ఒకటి నుంచి లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కొన్ని ప్రాంతాల్లో ఇది జరగాలి. దాదాపు 15 రోజుల సమయమే ఇంకా మిగిలి ఉంది. ఇంతవరకూ కులాల సమాచారాన్ని ఏ విధంగా సేకరిస్తారన్న విషయాన్ని స్పష్టంచేస్తూ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. గతంలో ఎప్పుడూ ఇంత జాప్యం జరగలేదు. బహుశా ప్రక్రియ ప్రారంభానికి ముందు చాలా తక్కువ వ్యవధిలో దాన్ని జారీచేస్తే వివాదాలను బాగా పరిమితం చేయగలమన్న ఉద్దేశమే దానికి కారణం కావొచ్చు.

నోటిఫికేషన్ ఆలస్యం చేస్తున్నా జనాభాగణనలో పాల్గొనే సిబ్బందికి వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వటం దాదాపుగా పూర్తయింది. శిక్షణ సందర్భంగా ఒక విషయాన్ని స్పష్టంచేశారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల (ఎస్సీ, ఎస్టీ) విషయంలో గతంలో చేసినట్టే ఆయా కులాల, తెగల సమాచారాన్ని సేకరిస్తారు. అంటే కేంద్ర ప్రభుత్వం గుర్తించిన రాష్ట్రాల వారీ ఎస్సీ, ఎస్టీ జాబితాను అనుసరించి ఎవరు ఏ కులానికి చెందితే అక్కడ వారి సమాచారాన్ని నమోదుచేస్తారు. తాము ఎస్సీ వర్గానికి చెందినవారమని ఒక కుటుంబం చెబితే ఆ వర్గంలో ఏ కులమో తెలుసుకుని ఫాంలో సంబంధిత బ్రాకెట్‌లో టిక్కు పెట్టుకుంటారు. ఎస్టీల విషయంలోనూ అదే చేస్తారు. మరి వెనుకబడిన కులాల (బీసీలు) విషయంలో దీన్నే చేస్తారా అంటే? ఇప్పటివరకూ వస్తున్న సమాచారం ప్రకారం అలా చేసే అవకాశం కనపడటం లేదు. కేంద్ర జాబితాలో బీసీ కులాల సంఖ్యకు, రాష్ట్రాల జాబితాలోని బీసీ కులాల సంఖ్యకు చాలా తేడా ఉంది. ఉదాహరణకు తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 133 కులాలను బీసీలుగా గుర్తిస్తే కేంద్ర జాబితాలో 90 కులాలు మాత్రమే ఉన్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం 346 కులాలను బీసీలుగా గుర్తిస్తే కేంద్రం మాత్రం 261నే పరిగణనలోకి తీసుకుంది. కాబట్టి తన జాబితా ప్రకారం బీసీల జనాభాను కులాల వారీగా గుర్తించటానికి కేంద్రానికి ఇబ్బందులు ఉన్నాయి. ఒకవేళ అలా చేస్తే కొన్ని వందల కులాలు ఆ జాబితాకు బయటే ఉండిపోతాయి. పోనీ రాష్ట్రాల వారీ బీసీల జాబితాను పరిగణనలోకి తీసుకుని వాటి ప్రకారం విడివిడి కులాల జనాభా లెక్కలను సేకరిస్తే వాళ్లందరినీ కేంద్ర బీసీ జాబితాలో చేర్చాలనే డిమాండు వెంటనే ఊపందుకుంటుంది. దాన్ని ఎదుర్కొని సమస్యను పరిష్కరించటానికి కేంద్రం సిద్ధంగా లేదు. బీసీల వర్గీకరణకు ఏర్పాటుచేసిన జస్టిస్ రోహిణి కమిషన్ ఇచ్చిన నివేదికకే ఇంతవరకూ అతీగతీ లేదు. 2017లో ఏర్పాటైన ఆ కమిషన్‌కు నివేదిక ఇవ్వటానికే ఆరేళ్లు పట్టింది. దాని సిఫార్సులు ఏమిటో ఇప్పటికీ బయటపెట్టలేదు. రిజర్వేషన్లకు బయట ఉన్న కులాలన్నిటినీ అగ్రకులాలే అనుకుంటే అవన్నీ వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో ఉన్నాయి. అక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ జాబితాలను పరిగణనలోకి తీసుకుని ప్రతి రాష్ట్రానికి నిర్దిష్టంగా అగ్రకుల జాబితానో, నాన్ రిజర్వేషన్ కేటగిరీ జాబితానో రూపొందించాలి. దీనికి కేంద్రం ఆమోదముద్ర వేయాలి. దానికీ ఇప్పటికిప్పుడు సిద్ధంగా లేదని తెలుస్తోంది.

ఈ సమస్యలన్నిటినీ దృష్టిలో ఉంచుకుని గతాన్నే పునరావృతం చేయాలన్న నిర్ణయానికి కేంద్రం వచ్చినట్లు తెలుస్తోంది. 2011లో ఆనాటి యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) ప్రభుత్వం బీసీ జనాభా ఎంతో తేల్చాలన్న డిమాండుకు తలవొగ్గి సామాజిక, ఆర్థిక, కుల గణన (ఎస్ఈసీసీ)ను చేపట్టింది. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ పెద్దను తమ కులం ఏమిటో చెప్పాల్సిందిగా కోరింది. తమ కులం పేరు గురించి తాము ఏమనుకుంటున్నారో అదే పొల్లుపోకుండా వారు చెప్పారు. వారు ఏది చెబితే దాన్ని గణన సిబ్బంది రాసుకున్నారు. కొందరు ప్రధాన కులం పేరు చెప్పారు. మరికొందరు ఉపకులం పేరు చెప్పారు. కులానికి చెందిన ప్రాంతనామాన్ని చెప్పినవారూ ఉన్నారు. గోత్రాన్ని చెప్పటానికే కొందరు పరిమితమయ్యారు. చాలామంది తాము ఫలానా వారమని ఇంటిపేర్లు చెప్పారు. ఇట్లా ప్రజలు ఏది చెబితే దాన్ని నమోదుచేసుకున్నారు. వాటన్నిటినీ పరిశీలిస్తే 45 లక్షల పైచిలుకు పేర్లు వచ్చాయి. ఇవన్నీ మీ కులం ఏమిటి? అన్న సాధారణ ప్రశ్నకు వచ్చిన స్పందనలు. ఇట్లా ఎందుకు నమోదు చేసారంటే, ప్రజలు తమ కులం గురించి తాము చెప్పుకున్న దాన్నే ప్రామాణికంగా తీసుకోవాలనీ, మీది ఫలానా కులమని చెప్పాలని ప్రభుత్వం వారిని బలవంతం చేయలేదనీ సమర్థించుకున్నారు. ప్రజలు చెప్పినదాన్ని యథాతథంగా నమోదుచేస్తే చిక్కులు రావా? అన్న ప్రశ్న ఆనాడూ వచ్చింది. ఆ చిక్కులను విడదీసి ప్రామాణికంగా కులాల లెక్కలను తేల్చటానికి నిపుణుల కమిటీని వేయాలని కూడా నిర్ణయించుకున్నారు. అట్లా ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ పనగారియ సారథ్యంలో (2015 జూలై) కమిటీని వేశారు. పార్లమెంటులో అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ పనగారియా కమిటీ దాదాపుగా తనకు అప్పగించిన పనిని పూర్తిచేసిందని కేంద్ర ప్రభుత్వం సమాధానం కూడా ఇచ్చింది. ఇంతగా ఊరించి చివరికి 45 లక్షల పైచిలుకు పేర్లు ఎందుకూ పనికిరావని స్వయంగా సుప్రీంకోర్టుకు కేంద్రం తెలియచేసింది. ప్రజలు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రామాణిక కులాల జాబితాను తయారుచేయలేమనీ కనీసం బీసీల సంఖ్యను కూడా తేల్చలేమని ఒక అఫిడవిట్‌ను సమర్పించింది. తమ దగ్గర ఉన్న జాబితా తప్పులతడక అని కేంద్రమే స్వయంగా చెప్పటంతో ఎస్ఈసీసీ నివేదిక కావాలని మహారాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రూ. 5,000 కోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన దేశవ్యాప్త కులగణన ఎందుకూ పనికిరాకుండా పోయింది. అయితే కులాన్ని మినహాయించి ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఎస్ఈసీసీలో లభ్యమైన సమాచారం.. ప్రభుత్వ పథకాల అమలుకు బాగా పనికివస్తుందని పేర్కొంటూ దాన్ని అందరికీ అందుబాటులో ఉంచింది. ప్రజలు తమ కులం ఏదో తమంతట తాము చెప్పేదాన్నే పరిగణనలోకి తీసుకోవటం వల్ల ఎస్ఈసీసీ విఫలమైందని గట్టిగా వాదించిన కేంద్రం మరి ఇప్పుడు అదే విధానాన్ని ఎందుకు అవలంబిస్తోందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. కృత్రిమమేధతో పాటు సంక్లిష్ట సమాచారాన్ని విశ్లేషించటానికి ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆ తరహా చిక్కుముడుల నుంచీ గట్టెక్కుతామని కేంద్ర అధికారులు చెబుతున్నారు. భవిష్యత్తులో చిక్కుముడులు వీడతాయా? చరిత్ర పునరావృతం అవుతుందా? అన్నది సాంకేతిక పరిజ్ఞానంపైనే ఆధారపడి ఉండదు. రాజకీయ ప్రయోజనాలే సమాచార విశ్లేషణలను నిర్దేశిస్తాయి. కులగణను చాలా కాలం బీజేపీతో పాటు ఆరెస్సెస్ కూడా తీవ్రంగా వ్యతిరేకించింది. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి కులగణననూ, ఆయా కులాల జనాభా సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉండాలనే డిమాండ్లనూ కాంగ్రెస్ పార్టీ బలంగా ముందుకు తేవటంతో బీజేపీ దృక్పథంలో మార్పు వచ్చింది. అనూహ్యంగానే కేంద్ర మంత్రివర్గం జనాభా లెక్కలతో పాటు కులగణనను కూడా చేపట్టాలని నిర్ణయించింది. అంతకుముందు కేరళలో జరిగిన ఆరెస్సెస్ సమావేశంలో కూడా కులగణనపై సాగిన సానుకూల చర్చలూ అందుకు దోహదం చేశాయి. హిందూత్వ భావన పునాదిగా ప్రజల్లో ఏకీకరణ రావటానికి కులాలు అడ్డంకిగా ఉన్నాయన్న అంచనా ఆరెస్సెస్‌లో ఒకప్పుడు బలంగా ఉండేది. కులంపోవాలి.. మతం మిగలాలి.. ప్రజల మధ్య సాంస్కృతిక ఐక్యత మతం ఆధారంగా జరగాలి.. అన్నదే సంఘ్ పరివార్ సిద్ధాంత భూమికగా చలామణి అయింది. దీనికి భిన్నంగా ఏ విశ్లేషణ వచ్చినా, ఏ సమాచారం ఉన్నా దాన్ని హిందువుల ఏకీకరణకు అడ్డంకిగానే భావించింది. మరిప్పుడు కుల లెక్కలు ఆ ఏకీకరణకు ఇబ్బందిగా మారటాన్ని అంత తేలికగా తీసుకోకపోవచ్చు.

## చేతిలో జాతీయ జెండా.. గుండెల్లో బలమైన అజెండా: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

రాయపూడి: మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగుర వేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చింది. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలి. దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## కసితో పనిచేద్దాం.. పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభివృద్ధి సాధిద్దాం: లోకేశ్

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదని.. చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ విద్యా రంగంలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. పాఠ్యపుస్తకాలపై సీఎం ఫొటో, తన ఫొటో లేదని, ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫొటోలను వేశామన్నారు. "విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇంకా ఎన్నేళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పక్క రాష్ట్రాల వైపు చూస్తాం? అన్నిరంగాల్లో ఏపీని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. కులం, మతం, ప్రాంతాలకతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ప్రమాణం చేద్దాం. కసితో, పట్టుదలతో పనిచేద్దాం. పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభివృద్ధి చేద్దాం" అని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదు: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు. "ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ" అని సీఎం వివరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ప్రత్యేక ఆకర్షణగా ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ "బాంధనీ" తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన "పాకెట్ స్క్వేర్"ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు.

ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ

దిల్లీలోని ఎర్రకోటపై మోదీ వరుసగా 13వ సారి జాతీయ జెండా ఎగురవేశారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

## 'వందేమాతరం ఆలాపన'.. సోనియాపై భాజపా విమర్శలు.. ఖండించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారంటూ భాజపా ఆరోపించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుందని భాజపా అధికార ప్రతినిధి గోపాల్ కృష్ణ అగర్వాల్ పేర్కొన్నారు.కాంగ్రెస్ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను అగర్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో సోనియా గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరం కేవలం గేయం మాత్రమే కాదు. స్వాతంత్ర్య పోరాటం, జాతీయ చైతన్యం, దేశభక్తికి ప్రతీక. కాంగ్రెస్ వైఖరి అత్యవసర పరిస్థితి నాటి ధోరణిని గుర్తు చేస్తోంది" అని విమర్శలు గుప్పించారు. మరోవైపు భాజపా అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్.. సోనియా గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి, పార్టీ కార్యకర్తలను ఆపాలని కోరారని మండిపడ్డారు.

ఖండించిన కాంగ్రెస్...

అయితే కాంగ్రెస్ ఈ ఆరోపణలను ఖండించింది. వందేమాతరం పూర్తి గేయాన్ని ఆపే ప్రయత్నం జరగలేదని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలాసేపు నిల్చొని ఉండటంతో ఆయనకు కుర్చీ తీసుకురావాలని సోనియా గాంధీ సైగ చేశారని వివరించారు. దీనిని భాజపారాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వందేమాతరం ఆలాపనపై కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ఆయన తెలిపారు.,

## పీవోకేలో పరిస్థితి బాధాకరం: ఒమర్ అబ్దుల్లా

మొదటిపేజీ తరువాయి

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు గురించి స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఈ ప్రత్యేక హోదాను కేంద్రం రద్దు చేయకపోయి ఉంటే.. జమ్మూకశ్మీర్‌లో విలీనం అయ్యేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు తిరుగుబాటు చేసేవారని అన్నారు. "1947లో పాకిస్థానీ దురాక్రమణదారులకు వ్యతిరేకంగా కశ్మీర్ ప్రజలు పోరాడారు. ఇప్పుడు సరిహద్దుల్లో పరిస్థితులను చూసినప్పుడు.. మన పూర్వీకులు చెప్పిన మాట నిజమని అర్థమవుతోంది. 'దాడికి దిగాలనుకునేవారికి హెచ్చరిక.. మీకు బుద్ధి చెప్పేందుకు కశ్మీరీలం అయిన మేం సిద్ధంగా ఉన్నాం' అని వారు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ప్రజల పరిస్థితి చూస్తుంటే.. బాధగా ఉంది. రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదా రద్దు చేయకపోయి ఉంటే.. తమను తిరిగి జమ్మూకశ్మీర్‌లో విలీనం చేయమని పీఓకే ప్రజలు తిరుగుబాటు చేసేవారని నేను భావిస్తున్నాను. వారికోసం మనం అసెంబ్లీలో సీట్లు ఖాళీగా ఉంచుతున్నాం. ఏదో ఒకరోజు ఆ సీట్లు నిండుతాయన్న ఆశతో ఉన్నాం" అని అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించేవరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఇంటర్వ్యూల్లోనే 90 శాతం అవినీతి: రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు భాజపా ఈ వ్యాఖ్యలను ఖండించింది. "ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయన రాజకీయాలు చేస్తున్నారు.

## కాంగ్రెస్‌ది తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం: కేంద్రమంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షలాది మందితో సామూహిక వందేమాతరం గీతాలాపన చేయిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం నేతలారా.. దమ్ముంటే అడ్డుకోండని సవాల్ విసిరారు. వందేమాతరం గీతాన్ని అవమానిస్తే 3 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. చట్ట ప్రకారం వ్యవహరించే తమను మతతత్వవాదులంటారా అని మండిపడ్డారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చలపతిరావు**
**- మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ నాగరాజు**
**- కుక్కునూరు పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్ బాబు**
**- టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ**
**- కామ్రేడ్ సుందరయ్యభవనం వద్ద నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు**
**- సీపిఐ కార్యాలయం వద్ద కొన్నె లక్ష్మయ్య**

**గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
మండల కేంద్రమైన కుక్కునూరులోని అన్ని మండల కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్ లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ చలపతిరావు, ఎంపీడిఓ నాగరాజు,సిఐ బాల సురేష్ బాబు, ఎస్ఐ రాజారెడ్డి ,జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ పట్ల రెవిన్యూ,పంచాయతీ,పోలీసు అధికారులు తమ నిబద్ధతను చాటుకున్నారు.



### టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు(నాగు) ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల"తిరంగా ర్యాలీ"నిర్వహించారు.స్థానిక పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.అన్ని కార్యాలయాల్లో జెండా ఎగురవేసిన కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, అభివృద్ధి, భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సమాజంలో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం పెంపొందించేందుకుఎల్లప్పుడూ కృషి చేస్తామని ప్రతిజ్ఞలు చేశారు.ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాజీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, ధార్మిక శాఖ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, బిజెపి మహిళ నాయకురాలు వరలక్ష్మి,సీనియర్ నాయకులు సరిహద్దు సత్యనారాయణ, రిటైర్డ్ మిలటరీ అధికారి బాపిరాజు,డిఆర్వో కేసరివి,వీఆర్వోలు సాయి, ముత్యం, రామకృష్ణ , నాగరాజు,రాము,కుమారస్వామి, సీనియర్ సర్వేయర్ మధుసూధన్ రావు, పోలీస్ సిబ్బంది సుకుమార్, నాగేశ్వరరావు,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌కు ప్రశంసా పత్రం

**- కుక్కునూరు సీనియర్ అసిస్టెంట్(ఆర్.ఐ) రహ్మాన్ కు దక్కిన గౌరవం**

**గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**



80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలోని కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, (ఇంచార్జ్ ఆర్.ఐ)గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఆబిద్ రహ్మాన్ కు "ఉత్తమ సీనియర్ అసిస్టెంట్" అవార్డు దక్కింది.శుక్రవారం ఏలూరులో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చేతుల మీదుగా రహ్మాన్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఎస్పీ కె ప్రతాప్ శివకిశోర్,జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రెవెన్యూ శాఖలో రహ్మాన్ చేస్తున్న విధి నిర్వహణ, ప్రజా సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు, స్థానిక మండల ప్రజలు రహ్మాన్‌ను అభినందించారు.రహ్మాన్ మాట్లాడుతూ తన విజయంలో సహకరించిన అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులకు, మండలంలోని నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# అస్వస్థతకు గురైన చిన్నారులకుఎమ్మెల్యే పరామర్శ

**గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామంలో పంచాయతీ మంచినీటి ట్యాంకులో విషపూరిత రసాయనాలు కలవడంతో ఆ నీటిని తాగిన 13 మంది చిన్నారులు అస్వస్థతకు గురై జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానం, అవసరమైన మందులు తదితర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకుని, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.అస్వస్థతకు గురైన చిన్నారుల కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.గ్రామంలో తాగునీటి ట్యాంకులో విషపూరిత రసాయనాలు ఎలా కలిశాయనే విషయంపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి నమూనాలను పరీక్షించి, పూర్తి స్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని అధికారులను కోరారు.
ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పి. అంకంపాలెం గ్రామంలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు అనిల్, నాలి శ్రీనివాస్, సంకుల రామకృష్ణ, రూపా సత్యనారాయణ, పద్దం వెంకట





కృష్ణ, సింగూలూరి ఏసుబాబు, శివ కుమార్, చిరంజీవి, మారిశెట్టి సాయి, జట్ల సత్యనారాయణ, నవీన్, గణేష్, రాయి సుబ్బారావు, వనమా రాంబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో శ్రవణ్ ప్రకాష్ కోడిచర్ల ప్రత్యేక పూజలు

**మహదేవపూర్ ఆగస్టు 15 (గాయత్రి న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు



కళకళలాడాలని ఆకాంక్షిస్తూ బీజేపీ జిల్లా నాయకులు శ్రవణ్ ప్రకాష్ కోడిచర్ల కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి అనుకూలంగా ఉండాలని కోరుకుంటూ స్వామివారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించినట్లు శ్రవణ్ ప్రకాష్ కోడిచర్ల తెలిపారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇట్యాల ధనరాజ్ గుప్తా, భజరంగదళ్ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు యాచం సంపత్ గుప్తా, విఘ్నేశ్వర రాజు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వల్లూరి శ్రీనివాస్, బీసీ సంఘం హైదరాబాద్ కార్యదర్శి పఠాన్ సీను, ఐవీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుధీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు రూరల్ ఎస్సై అరుదైన సాహసం

**గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్**
మంచు కొండలపై అడుగులు వేసింది ఒక్క వ్యక్తి కాదు. ఆ శిఖరాగ్రంపై రెపరెపలాడింది 140 కోట్ల భారతీయుల గర్వం.మౌంట్ ఎల్బ్రస్‌పై త్రివర్ణ పతాకం ఎగిరిన ఆ క్షణం భారతదేశ గౌరవం ప్రపంచ శిఖరాన్ని తాకిన క్షణం అని పలువురు వేనోళ్ళ పొగిడారు.ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. వి. వెంకటేశ్వరరావు, భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, రష్యాలోని కాకసస్ పర్వత శ్రేణుల్లో ఉన్న మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు)శిఖరాన్ని అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్ని శిఖరాగ్రంపై రెపరెపలాడించారు.మౌంట్ ఎల్బ్రస్‌పై 100 మీటర్ల త్రివర్ణ పతాకం ఎగురు వేసిన అరుదైన సాహస ఘనతను ఎస్సై సాధించారు.రష్యాలోని కాకసస్ పర్వత శ్రేణుల్లో ఉన్న మౌంట్ ఎల్బ్రస్ 5,642 మీటర్లు శిఖరాన్ని అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్ని శిఖరాగ్రంపై రెపరెపలాడించారు.భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, సుమారు 100 మీటర్ల పొడవైన జాతీయ జెండాను శిఖరంపై ప్రదర్శించడం ద్వారా దేశభక్తిని చాటిచెప్పారు.మంచు పర్వతాన్ని అధిరోహించడం సాధారణ సాహసం కాదు. తీవ్రమైన చలి, ప్రతికూల వాతావరణం, ఎత్తు, శారీరక ఒత్తిడి వంటి ఎన్నో సవాళ్లను అధిగమించి ఈ ఘనతను ఆయన సాధించారు.78 మీటర్ల నుంచి 100 మీటర్లకు త్రివర్ణ పతాకాన్ని మరింత ఉన్నతంగా తీసుకెళ్లాలనే సంకల్పం ఆయన దేశభక్తి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.మౌంట్ ఎల్బ్రస్ శిఖరంపై భారత జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించిన ఆ క్షణం ప్రతి భారతీయుడి హృదయంలో గర్వాన్ని నింపే ఘట్టంగా నిలిచింది.భారతదేశ గౌరవం ఎక్కడికైనా ఎంత ఎత్తుకైనా చేరుతుంది అనే స్ఫూర్తిదాయక సందేశాన్ని ప్రపంచానికి అందించిన ఈ సాహసం దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుంది. పోలీసు శాఖలో క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల, సేవాభావం ఎంతటి లక్ష్యాన్నైనా సాధించగలవని ఎస్సై వెంకటేశ్వరరావు సాహసం నిరూపించింది.తన ఈ సాహస ఘనతను దేశం కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు



అమరవీరులకు అంకితం చేయడం ద్వారా పోలీసు కుటుంబం పట్ల, దేశ రక్షణ పట్ల తన గౌరవాన్ని చాటుకున్నారు.ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. వి. వెంకటేశ్వరరావు మౌంట్ ఎల్బ్రస్ సాహస యాత్ర యువతకు దేశభక్తి, ధైర్యం, క్రమశిక్షణ, లక్ష్యసాధనకు స్ఫూర్తినిచ్చే విజయగాథగా నిలవాలని ఉన్నత అధికారులు అభినందించారు.

# కట్కం అశోక్ నియామకంపై మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**మహాదేవపూర్ ఆగస్టు 15 (గాయత్రి న్యూస్)**



మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కట్కం అశోక్ నియమితులైన సందర్భంగా బెగులూరు గ్రామ ఉపసర్పంచ్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మహాదేవపూర్ మండల అధ్యక్షుడు చల్లూరి సదానంద చారి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వర్గానికి చెందిన కట్కం అశోక్‌ను మండల అధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని అన్నారు. అశోక్ నాయకత్వంలో మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తామని సదానంద చారి పేర్కొన్నారు.

# మార్కాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, కలెక్టర్ ఎం.విజయ సునీత**

**మార్కాపురం, ఆగస్టు 15, గాయత్రి న్యూస్ ప్రతినిధి శివకుమార్:**
మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ కళాశాల మైదానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం తెలిపారు.అనంతరం పోలీస్ శాఖ నిర్వహించిన పరేడ్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు వీక్షించారు. విద్యార్థుల దేశభక్తి నృత్య





రూపకాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ శాఖల శకటాల ప్రదర్శనలో ఎన్ఆర్ఈజీఎస్ శకటానికి ఉత్తమ శకటం పురస్కారం లభించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం కోసం ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, డీఎఫ్ఓ అబ్దుల్ రోఫ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షునికి ఘన సన్మానం

**మహాదేవపూర్ ఆగస్టు 15: (గాయత్రి న్యూస్)**



మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కట్కం అశోక్‌ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పవన్ శర్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, కాళేశ్వరం వార్డు సభ్యులు రెవెల్లి రాకేష్, కాంగ్రెస్ నాయకులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల పాపారావు సాగునీటి పథకం ప్రారంభోత్సవంతో

**- 3500 ఎకరాలకు జీవజలం**

**- రైతుల కల నెరవేరిన రోజు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

గాయత్రి న్యూస్

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగ్గంపేట మండలం మామిడాడలో 3 కోట్ల 82 లక్షల రూపాయలతో నిర్మించిన జ్యోతుల పాపారావు సాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. 3500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ఈ పథకంతో మామిడాడ, ఇర్రిపాక, నరేంద్ర పట్నం, మర్రిపాక, గొల్లలగుంట గ్రామాల రైతులకు ఎంతో మేలు జరగనుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పథకం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి దిగుబడులు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని చెప్పారు. సానా సతీష్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ 1994 నుండి నిత్యం రైతు శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించడం ఆయన ప్రత్యేకత అన్నారు. రైతుల సంక్షేమంతో పాటు యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను మరింత విస్తరించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమం, సాగునీరు, త్రాగునీరు కోసం జ్యోతుల నెహ్రూ నిరంతరం కృషి చేస్తున్న రైతు బాంధవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాలచర్ల నాగేంద్ర చౌదరి,



పిల్ల చంటిబాబు, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ఈఈ. దేవర శ్రీనివాసులు, డి ఈ వి ప్రసాద్, ఏ ఈ ఈ వంశీధర్, జంపన సీతారామచంద్ర వర్మ, బస్వా చినబాబు, బొడ్డేటి సుమన్, వేగి రామకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మనోహర్‌కు ఎమ్మెల్యే, ఆర్డీవో ప్రశంసలు

శ్రీకాళహస్తి, గాయత్రి న్యూస్, ఆగస్టు 15: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏ.మనోహర్‌ను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మనోహర్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. శ్రీకాళహస్తి నాలుగు మాడవీధుల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. శ్రీకాళహస్తి ఆలయ దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వాహనాలతో పాటు స్థానికుల రాకపోకలు కూడా అధికంగా ఉంటాయి. ఇలాంటి రద్దీ పరిస్థితుల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన మనోహర్ సేవలను అధికారులు ప్రశంసించారు.

## సూరారంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ఆకుల శివ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు**

మహాదేవపూర్ ఆగస్టు 15 (గాయత్రి న్యూస్)



మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో దేశభక్తి, ఐక్యతను చాటేలా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహాదేవపూర్ ఆగస్టు 15 (గాయత్రి న్యూస్)



మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుర్సింగ బాపు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాపు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాపు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ప్రజల అభ్యున్నతికి, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సోదారి జ్యోతి, టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ సడవల్, సోదారి సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, శ్రావణ్, అంగన్వాడీ టీచర్ భాగ్య లక్ష్మి, సిబ్బంది దుర్గం జగదీష్, కుడిమెత సమ్మయ్య, కుమ్మరి రమేష్‌తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వాసవీ విద్యానికేతన్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

గాయత్రి న్యూస్ ప్రతినిధి రామడుగు శివ కుమార్, ఆగస్టు, 15, మార్కాపురం:



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్వీకేపీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో వాసవీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. దేశభక్తి, భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ గౌరవనీయ కలెక్టర్‌తో పాటు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా వాసవీ విద్యానికేతన్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాయత్రి న్యూస్



లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల యన్.ఎస్.ఎస్. యూనిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు ఎన్.సి.సి బాలికల విభాగం వారి ఆధ్వర్యంలో నేడు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్.సి.సి బాలికల విభాగం మరియు సెక్యూరిటీ వాళ్ళు కవాతు చేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి క్లబ్ వారు నిర్వహించిన వ్రాత, మౌఖిక, చిత్ర లేఖనం మీద పోటీలను నిర్వహించి వాటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, లకిరెడ్డి బాలిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ బోర్డు మెంబెర్స్ యండూరి సాంబశివ రావు గోగులమూడి సీతా రామి రెడ్డి బహుమతులను, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, ట్రస్ట్ బోర్డ్ మెంబెర్స్, ఫిజికల్ డైరెక్టర్లు డా. యన్.వి.రాజ్ కుమార్ , యస్.దుర్గా రెడ్డి , శ్రీమతి .బేబీ రాణి , ఎన్.ఎస్.ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శీలం ఉమా మహేశ్వర రెడ్డి, యన్.సి.సి ఇన్ ఛార్జ్ శ్రీమతి.ఆర్.పవిత్ర మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనారు.

## విద్యుత్ శాఖలో అరుదైన రికార్డు.. 'మాణిక్యం'కి 'ఉత్తమ ప్రతిభ' పురస్కారం!

గాయత్రి న్యూస్



అవిధి నిర్వహణలో నిబద్ధత, పనిలో వేగం తోడైతే అసాధ్యమైన రికార్డులు కూడా సుసాధ్యమేనని నిరూపించారు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట విద్యుత్ శాఖ ఉద్యోగి మాణిక్యం. రోజువారీ బిల్లింగ్ ప్రక్రియలో తనదైన మెరుపు వేగంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే సరికొత్త రికార్డును నెలకొల్పారు. ఒకే ఒక్క రోజు వ్యవధిలో ఏకంగా 2,000 గృహాలకు విద్యుత్ బిల్లులు తీసి అసాధారణ ప్రతిభను కనబరిచారు. మాణిక్యం సాధించిన ఈ అరుదైన మైలురాయికి గుర్తింపుగా, 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేట విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం ఆయనకు 'ఉత్తమ ప్రతిభ' పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏడీఈ ఆర్. శేఖర్, జూనియర్ ఒకౌంట్స్ ఆఫీసర్ జేఏఓ మనయ్య, మరియు డివిజనల్ స్థాయి సహాయ ఇంజనీర్లు ఏఈలు మాణిక్యానికి అవార్డును ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. "కష్టపడి పనిచేసే ప్రతి ఉద్యోగికీ తగిన గుర్తింపు లభిస్తుందని, మాణిక్యం సాధించిన ఈ రికార్డు సిబ్బంది అందరికీ స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. తోటి సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు కూడా మాణిక్యం శ్రమను, విధి నిర్వహణ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సోమవరం విద్యార్థులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేయూత



గాయత్రి న్యూస్

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో విద్యా ప్రతిభను గుర్తించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ప్రోత్సాహకాలు అందించింది. 2026 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన జ్యోతుల హర్షిత కు ఫౌండేషన్ తరపున 5000 రూపాయల నగదు ప్రోత్సాహకం అందజేశారు. అదేవిధంగా 9వ తరగతిలో చదువులో రాణించిన విద్యార్థికి 2000 రూపాయలు అందించారు. మొత్తం 7000 రూపాయల ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమవరం నీటి సంఘం చైర్మన్ జ్యోతుల కోటేశ్వరరావు, గంగిరెడ్ల దొరబాబు, మంచికంటి శ్రీను, ప్రగలపాటి వీరబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొచ్చర్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాయత్రి న్యూస్

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం కొచ్చర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొచ్చర్ల గ్రామ సర్పంచ్ ఆల రాము, ఉపసర్పంచ్ నిడుమోలు సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. దేశ నాయకులలో ఉన్న దేశభక్తి, త్యాగనిరతి, సేవాభావం వంటి గొప్ప లక్షణాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములుగా ఉంటూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వనరులను సమకూర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తామని సర్పంచ్ ఆల రాము, ఉపసర్పంచ్ నిడుమోలు సుబ్బారావు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు జామెట్రీ బాక్సులు, నోటు పుస్తకాలను అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ అవసరమైన సామగ్రిని అందించిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐదోసారి ఉత్తమ పైలట్‌గా కోటేశ్వరరావు

**- అత్యవసర సేవల్లో అంకితభావానికి అరుదైన గుర్తింపు**

గాయత్రి న్యూస్

సూళ్లూరుపేట అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు నిరంతరం సేవలందిస్తున్న సూళ్లూరుపేట 108 అంబులెన్స్ పైలట్ ఎ. కోటేశ్వరరావు మరో అరుదైన ఘనతను సాధించారు. విధి నిర్వహణలో చూపుతున్న అంకితభావం, సమయస్ఫూర్తి, బాధ్యతాయుతమైన సేవలకు గుర్తింపుగా ఐదోసారి ఉత్తమ పైలట్ అవార్డును అందుకున్నారు. తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా నిర్వాహకులు సురేష్, జిల్లా పర్యవేక్షణ అధికారి రమేష్ చేతుల మీదుగా ఎ. కోటేశ్వరరావుకు ఉత్తమ పైలట్ అవార్డును అందజేశారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్‌కు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించడంలో పైలట్‌ది కీలకమైన బాధ్యత. రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, గర్భిణుల అత్యవసర పరిస్థితులు తదితర సందర్భాల్లో ప్రాణాలను కాపాడేందుకు ప్రతి నిమిషం ఎంతో విలువైనదిగా ఉంటుంది. అలాంటి సమయంలో వాహనాన్ని వేగంగా, అదే సమయంలో సురక్షితంగా నడుపుతూ బాధితులను ఆసుపత్రులకు చేర్చడంలో కోటేశ్వరరావు ప్రత్యేక ప్రతిభ కనబరుస్తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తూ, అత్యవసర సమాచారానికి వెంటనే స్పందించడం, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, బాధితులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడం వంటి అంశాల్లో ఆయన చూపుతున్న ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. ఇప్పటికే పలుమార్లు ఉత్తమ పైలట్‌గా గుర్తింపు పొందిన ఎ. కోటేశ్వరరావు తాజాగా ఐదోసారి ఉత్తమ పైలట్ అవార్డును అందుకోవడం విశేషంగా నిలిచింది.



ఐదోసారి ఉత్తమ పైలట్ అవార్డు అందుకున్న ఎ. కోటేశ్వరరావుకు సూళ్లూరుపేట ప్రజలు, సహచరులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో అండగా నిలుస్తూ సేవలందిస్తున్న ఆయనకు మరిన్ని గుర్తింపులు రావాలని ఆకాంక్షించారు. 11

## ఘనంగా అమలాపురం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్రయ దినోత్సవ వేడుకలు



గాయత్రి న్యూస్

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శనివారం అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబీ ఆధ్వర్యంలో అమలాపురం గిడుగు రుద్రరాజు నివాసం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో త్యాగఫలం భారతదేశంలో స్వతంత్రం రావటం అని భారతదేశాన్ని 90 శాతం నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని ఇప్పుడు పరిపాలించే పార్టీ ఒక్కరు కూడా స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదని జైలుకు వెళ్లలేదని అన్నారు. భారత మాజీ ప్రధాని 12 సంవత్సరాలు స్వతంత్ర పోరాటంలో జైలుకు వెళితే జైలు ముఖం చూడని వాళ్ళు ముప్పటికి 12 సంవత్సరాలు ప్రధాని పదవి చేశారని గొప్పలు చెప్పుకుంటున్నారని నెహ్రూ గాంధీ లను విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముసుని రామకృష్ణారావు, యార్లగడ్డ రవీంద్ర, దేవరపల్లి రాజేంద్ర బాబు, దోనిపాటి విజయలక్ష్మి, కుడుపూడి శ్రీనివాసరావు, ఏలేశ్వరం రాధాకృష్ణ, నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, అరిగెల శ్రీరామ్ మూర్తి, మాచవరపు శివన్నారాయణ, పులుసుగంటి ప్రకాష్, అప్పన శ్రీరామకృష్ణ, సుబ్బు ప్రసాద్ వడ్డీ నాగేశ్వరరావు, గోడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం ఏవో భారతి ఉత్తమ సేవలకు ప్రతిష్ఠాత్మక అవార్డు

గాయత్రి న్యూస్



చిత్తూరు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బంగారుపాళ్యం మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏవో) భారతి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు.రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయ సలహాలు అందించడం, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ వ్యవసాయ పథకాలను రైతులకు చేరువ చేయడంలో భారతి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.మండలంలోని రైతుల సమస్యలను తెలుసుకుంటూ, వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందించడంలో భారతి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అధికారులు, రైతులు అభినందించారు. అవార్డు అందుకున్న భారతి మరిన్ని విజయాలు సాధించాలని వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు ఆకాంక్షించారు.

## 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరణ



.గాయత్రి న్యూస్

బెల్లంకొండ మండల కేంద్రంలోని 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జాతీయ జెండాను ఎగరవేశారు బెల్లంకొండ పోలీస్ స్టేషన్ లో ఎస్సై పి గోపి మాట్లాడుతూ మన దేశానికి బ్రిటిష్ పాలన నుండి దేశానికి 1947 ఆగస్టు 15 రోజునవిముక్తి చెందినది మన దేశానికిస్వాతంత్రం ఊరికే రాలేదు. ఎంతోమంది వీరుల రక్త తర్పణంతో వచ్చింది అలాంటి మహానుభావులలో మన తెలుగు నేల గర్వించదగ్గదని చెప్పుకోవచ్చు మన దేశంలో హిందువులు. ముస్లింలు. క్రైస్తవులు. సిక్కులు మనమందరం కలిసి ఉంటాం ఒకరితో ఒకరు కులమతం లేకుండా ఒకరిపై ఒకరు గొడవ పడకుండా స్నేహంగా ఉండటం బిన్నతవంలో ఏకత్వం అంటే ఇదే మన దేశ గౌరవంగా భావించవచ్చు అని అన్నారు. బెల్లంకొండ మండల కేంద్రంలోని గవర్నమెంట్ ఆఫీసుల యందు కాలేజీలు. జిల్లా పరిషత్ హై స్కూల్ లు. ఎలిమెంటరీ స్కూల్ లు. అంగన్వాడి స్కూల్లో రెపరెపలాడుతున్న మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేసి మహాత్మా గాంధీ లాంటి వారందరకో పూలమాలలు వేసి స్వాతంత్రదినోత్సవం ఘనంగా జరిపినారు.

## మహాత్ముల త్యాగాల ఫలితమే స్వాతంత్రం.. బాపనపల్లి.


గాయత్రి న్యూస్



గుంటూరు జిల్లా, పొన్నూరు 80 వ స్వాతంత్రం దినోత్సవంను స్వాతంత్ర పురస్కరించుకొని శనివారం పొన్నూరు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి, జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాద రావు ఆధ్వర్యంలో పొన్నూరు అంబేద్కర్ సెంటర్ వద్ద అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహమునకు పూలమాలలు వేసి ఆయనకి ఘనంగా నివాళులర్పించారు.తదుపరి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించి వారి త్యాగ ఫలితముగా మనదేశానికి స్వాతంత్రం సిద్ధించినదనీ వారు పేర్కొన్నారు.80 సంవత్సరాలోకి వచ్చిన సందర్భంగా మన పొన్నూరు ఆర్యవైశ్య నాయకుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాద రావు 79 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా వారికి పొన్నూరు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్రస్మృతి పరిరక్షణ సమితి తరపున వారికి సన్మానం చేశారు..ఈ కార్యక్రమంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాటికొండ వెంకట శివరామకృష్ణ, జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ తులసి రాణి ,అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి పొన్నూరు పట్టణ అధ్యక్షులు తాటికొండ ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి జవ్వాజి వెంకట సత్యనారాయణ, కోశాధికారి కర్నాటి వెంకటేశ్వర్లు, అవ్వరు ఆదెమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అవ్వరు వెంకటేశ్వర్లు, భవిరీశెట్టి వెంకటేశ్వర్లు, పొట్టి రామకృష్ణారావు, లింగమల్లు మురళి, పోలిశెట్టి సురేష్, పోలిశెట్టి వెంకట సుబ్బారావు పలువురు పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు...

## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు

గాయత్రి న్యూస్


దేశానికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలి. వారి ఆశయాలకు అనుగుణంగా సుసంపన్నమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి.వసంత వెంకట కృష్ణప్రసాదు, మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎన్టీఆర్ జిల్లా


## వేమవరప్పాడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాయత్రి న్యూస్




80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కైకలూరు నియోజకవర్గంలోని వేమవరప్పాడు గ్రామంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వేమవరప్పాడు గ్రామపంచాయతీ కార్యాలయం, వేమవరప్పాడు ఎంపీయూపీ పాఠశాల, కేడీసీసీ కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వేమవరప్పాడు ఎంపీయూపీ పాఠశాలలో పనిచేస్తున్న వంట సిబ్బంది, ఆయమ్మను మాజీ సర్పంచ్ జ్ఞాపకార్థం ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయిన గోవర్ధన్, పీఏసీఎస్ అధ్యక్షులు నున్న వెంకటేశ్వరరావు (కొండ), నీటి సంఘం అధ్యక్షులు బోడావుల వసంతరావు, జనసేన నాయకులు బోడావుల రవీంద్ర రాజు, పాఠశాల కమిటీ చైర్మన్ జి. రత్నం, వైస్ చైర్మన్ అంకమ్మ, పాఠశాల హెచ్ఎం వై. సామ్రాజ్యం, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ రాకేష్, సిబ్బంది, పీఏసీఎస్ సెక్రటరీ తలారి బుచ్చారావు, బోర్డు సభ్యులు తేరా థామస్, భూపతి జ్ఞానేష్, భూపతి ప్రకాష్, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడివాసవి జాగృతి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

గాయత్రి న్యూస్



పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద శ్రీ వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వాసవి జాగృతి వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, కారంపూడి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి కర్నాటి మహేష్, వాసవి జాగృతి చైర్మన్ గుండా వెంకటరమమేశ్వరావు,ఆర్య సంఘ అధ్యక్షులు మద్దు హనుమంతు రావు, కొమ్మూరి కిషోర్, కరాలపాటి పూర్ణ చంద్రశేఖర రావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# 6 నెలల స్వల్ప వ్యవధిలోనే 'జిల్లా ఉత్తమ గ్రామపంచాయతీ' అవార్డు సొంతం

- మల్లారం సర్పంచ్ అర్పిత రెడ్డి సమర్థ నాయకత్వానికి విశిష్ట గుర్తింపు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆది శ్రీనివాస్ చేతులమీదుగా పురస్కారం ప్రదానం
- జాతీయ వేదికపై 'డిజిటల్ కృషి' ప్రథమ బహుమతి నుంచి నేటి జిల్లా స్థాయి అవార్డు వరకు మల్లారం ఆదర్శ పయనం
- తాగునీటి వ్యవస్థలో డిజిటల్ విప్లవం: ఓపెన్ వెల్ సిస్టమ్, వాటర్ టైమర్లతో కరెంట్ బిల్లుల భారానికి చెక్
- పల్లెల్లో సోలార్ వెలుగులు: 10 సోలార్ దీపాలు, 4 హైమాస్ట్ లైట్లతో మారిన గ్రామీణ ముఖచిత్రం
- సమిష్టి కృషికి గౌరవమిది: గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానన్న సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి

గాయత్రి న్యూస్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ డిజిటల్ బాటలో సాగుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామ పంచాయతీ పల్లె ప్రగతిలో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోంది. మొన్ననే కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'సర్పంచ్ సంవాద్' వేదికగా 'డిజిటల్ కృషి - సమృద్ధి గావ్' జాతీయ స్థాయి పోటీల్లో మల్లారం సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి దేశంలోనే ప్రథమ బహుమతి సాధించి గ్రామానికి అంతర్జాతీయ, జాతీయ ఖ్యాతిని తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీ కోసం ప్రత్యేకంగా డిజిటల్ వెబ్‌సైట్‌ను రూపొందించడమే కాకుండా, గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల మరియు ప్రజా సంక్షేమంలో చూపిన అసాధారణ ప్రగతికి గాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మల్లారం గ్రామపంచాయతీ నేడు జిల్లా స్థాయి 'ఉత్తమ గ్రామపంచాయతీ' అవార్డును దక్కించుకుంది. సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన కేవలం ఆరు నెలల స్వల్ప వ్యవధిలోనే ఈ ప్రతిష్టాత్మక జిల్లా అవార్డును సాధించడం మల్లారం పంచాయతీ ప్రత్యేకతగా నిలిచింది. ఇంత తక్కువ వ్యవధిలో ఈ స్థాయి గుర్తింపును సాధించిన తొలి గ్రామంగా మల్లారం నిలిచిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాలనా కాలంలో మల్లారం గ్రామ పంచాయతీ పర్యావరణహిత సోలార్ విద్యుత్ వెలుగులు నింపుతూనే, తాగునీటి సరఫరా వ్యవస్థలో కూడా సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చింది. గ్రామంలోని డ్రింకింగ్ వాటర్ ట్యాంకులకు సంబంధించి కరెంట్ బిల్లుల భారానికి చెక్ పెడుతూ, పంపు సెట్లను నేరుగా ఆన్ మరియు ఆఫ్ చేసేందుకు వీలుగా ఆధునిక ఓపెన్ వెల్ డిజిటల్ సిస్టమ్‌ను అమర్చారు. దీనికి తోడు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహించేందుకు 3 డిజిటల్ వాటర్ టైమర్లను కూడా విజయవంతంగా ప్రారంభించారు. ఈ కొత్త సాంకేతికత వల్ల సమయానికి తాగునీరు అందడమే కాకుండా, విద్యుత్ మరియు నీటి వృధాను అరికట్టడం సాధ్యమైంది. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ ఖర్చులను నియంత్రించడంతో పాటు, గ్రామ ప్రజలకు మెరుగైన భద్రతను కల్పించాలనే ఉద్దేశంతో సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి ఆధ్వర్యంలో మల్లారంలోని ప్రధాన రహదారి, ముఖ్య



కూడళ్లలో ప్రాథమికంగా 10 సోలార్ విద్యుత్ వీధి లైట్లను ఏర్పాటు చేశారు. వీటితో పాటు గ్రామంలోని అంతర్గత వీధులన్నింటిలోనూ నాణ్యమైన ఎల్ఈడీ లైట్లను అమర్చి, ప్రధాన జంక్షన్లలో 4 హైమాస్ట్ లైట్లను అందుబాటులోకి తెచ్చారు. ప్రతి ఎల్ఈడీ స్తంభానికి ప్రత్యేక నంబరు కేటాయించి లైట్లు పాడైతే వెంటనే బాగు చేసేలా సాంకేతిక పర్యవేక్షణ వ్యవస్థను నెలకొల్పారు. సుదీర్ఘ వారెంటీ ఉన్న లైట్లను వాడటం ద్వారా పంచాయతీపై నెలనెలా పడే కరెంట్ బిల్లుల భారం భారీగా తగ్గనుంది. నేడు లభించిన ఈ జిల్లా ఉత్తమ అవార్డుపై సర్పంచ్ అర్పిత రెడ్డి సంగం మాట్లాడుతూ... "ఈ అవార్డు నా వ్యక్తిగత విజయం కాదు. మల్లారం గ్రామ ప్రజలందరి సహకారం, గ్రామపంచాయతీ సభ్యులు, సిబ్బంది మరియు అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు. రాబోయే రోజుల్లో కూడా మల్లారాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. డిజిటల్ వ్యవసాయం నుంచి నేటి సోలార్ వెలుగులు, తాగునీటి నిర్వహణ వరకు ఆరు నెలల స్వల్ప వ్యవధిలోనే మల్లారం సాధించిన ఈ విజయం జిల్లాలోని ఇతర పల్లెలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# కరీంనగర్-రేపాక నూతన బస్సుకు ఘన స్వాగతం

- రేపాక గ్రామంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ కాత మల్లేశం, పాలకవర్గ సభ్యులు



గాయత్రి న్యూస్

ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచే లక్ష్యంతో కరీంనగర్ నుండి రేపాక వరకు నూతనంగా ప్రారంభమైన ఆర్టీసీ బస్సుకు రేపాక గ్రామంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాత మల్లేశం ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. గ్రామ ప్రజలు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు కలిసి బస్సుకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ నూతన బస్సు సేవల ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు గ్రామీణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని సర్పంచ్ కాత మల్లేశం తెలిపారు. కరీంనగర్‌కు నేరుగా బస్సు సౌకర్యం కల్పించడం గ్రామ ప్రజల చిరకాల కోరిక అని, ఆ కోరిక నెరవేరడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

గాయత్రి న్యూస్



ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ౹ఖఔజీ ౧ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని విద్యార్థినీలు ఆలపించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, నరసయ్య లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో దేశం కోసం కుల, మత,వర్ణ తేడాలు లేకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయ సాధన కోసం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్క అమరవీరుడికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం పక్షాన ఘన నివాళులర్పించారు. దేశ ప్రగతిలో జర్నలిస్టులు కూడా బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గం, సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మన స్వాతంత్ర్యం: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- మున్సిపల్ కార్యాలయంలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- తొలిసారిగా మున్సిపల్ భవనంపై జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ పుల్కం రాజు
- గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి: వేములవాడలో జెండా ఎగురవేసిన మున్సిపల్ చైర్మన్
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ అభివృద్ధికి నిరంతర కృషి: పుల్కం రాజు

గాయత్రి న్యూస్

పట్టణ కాంగ్రెస్, సింగిల్ విండో, మున్నూరు కాపు సంఘాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కొనియాడారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఇది తొలి స్వాతంత్ర్య దినోత్సవం కావడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ భవనంపై చైర్మన్ పుల్కం రాజు మున్సిపల్ పాలకవర్గంతరుపున తొలిసారిగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం వెనుక వేలాది మంది త్యాగధనుల కష్టం ఉందని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, పటేల్ వంటి ఎందరో మహనీయులు చూపిన ధైర్యం, చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోవాలని ఆకాంక్షించారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంతో పాటు పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ



కార్యాలయం, సింగిల్ విండో సొసైటీ ఆవరణ, మున్నూరు కాపు సంఘం భవనం వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మహనీయుల ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కోఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వివిద పార్టీల నాయకులు, మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



గాయత్రి న్యూస్

రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు సెషన్స్ జడ్జి పుష్పలత జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వేడుకల అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు

# బావుసాయిపేట ప్రభుత్వ స్కూల్లో ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు

గాయత్రి న్యూస్




కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కన్నులపండువగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన శారీరక విన్యాసాలు, కరాటే, పిరమిడ్ ప్రదర్శనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన సాహస విన్యాసాలకు గ్రామస్థులు, తల్లిదండ్రులు ముగ్ధులై కరతాళ ధ్వనులతో అభినందించారు. చదువుతో పాటు క్రీడలు, విన్యాసాల్లో రాణించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాయత్రి న్యూస్



రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, ఐక్యతతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, చట్టబద్ధ పాలనతో పాటు ప్రజలకు స్నేహపూర్వకమైన, పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత పోలీసింగ్ సేవలను అందించడమే ప్రతి పోలీస్ అధికారి పని చేయాలని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఏ. ఓ, ఎస్.ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్**

గాయత్రి న్యూస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల అతులిత త్యాగ ఫలితంగానే భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది నిరంతరం సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మన అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. వైద్య సేవల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి.హెచ్. సంతోష్ కుమార్, సి.ఎస్. ఆర్.ఎం.ఓ డాక్టర్ ఎ. సుమన్ మోహన్ రావు, డిప్యూటీ సి.ఎస్. ఆర్.ఎం.ఓ డాక్టర్ జె. కాశీనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.డి. అసీఫ్, చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ రమాదేవితో పాటు పలువురు ప్రభుత్వ వైద్యాధికారులు, హెడ్ నర్సులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాయత్రి న్యూస్



సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఎలాగొండ రవి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యశీ వచ్చి 80 సంవత్సరాలు అయిన సందర్భంగా జిల్లా కవులకు మరియు రచయితలకు శుభాకాంక్షలు తెలపడం జరిగినది అంతేకాకుండా. . అలాగే సీ.సా.స అధ్యక్షులు జనపాల శంకరయ్య సిరిసిల్ల జిల్లాలోని యువ రచయితలు ముందుకు రావాలని సమాజ శ్రేయస్సుకు తమ కలాలను ఎక్కు పెట్టాలని కోరారు. సీ.సా.స గౌరవ అధ్యక్షులు కోడం నారాయణ, మాట్లాడుతూ స్వాతంత్రం ఎందరో మహానుభావులు వల్ల సిద్ధించిందని వారి అడుగుజాడల్లో నేటి యువత నడవాలని కోరారు. మరియు సాహితీవేత్త చిటికెన కిరణ్ కుమార్,జిల్లా రచయితల సంఘం యువజన కార్యదర్శి అంకారపు రవి,కరికె నరేందర్, దూడం గణేష్, రచయితలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్

**- యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో కీలక పాత్ర పోషించాలి**
**- అంబేద్కర్ ఆశయాలే సమానత్వానికి మార్గం: రాజ్యాంగ విలువల పరిరక్షణే లక్ష్యం**
**- మిత్రులు, కార్యకర్తలే నా బలం.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాం**

గాయత్రి న్యూస్

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని నంది చౌరస్తా వద్ద శనివారం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ గీతం ఆలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం వెనుక వేలాది మంది మహనీయుల అతులిత త్యాగాలు, సుదీర్ఘ పోరాటాలు ఉన్నాయని స్మరించుకున్నారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పటిమను ప్రతి భారతీయుడు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. మన చేతిలో రెపరెపలాడుతున్న జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది కోట్లాది భారతీయుల ఆశలకు, అమరవీరుల పోరాటాలకు, స్వేచ్ఛాకాంక్షకు సజీవ ప్రతీక అని అభివర్ణించారు. ఆ మహనీయులు కన్న కలలను, ఆశయాలను నిజం చేయడమే నేటి తరానికి ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, ఆయన రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం అనే గొప్ప విలువలను అందించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రతి పౌరుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కును కల్పించారని, పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం తన జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని ఏళ్లయినా సామాజిక అసమానతలు, వివక్ష పూర్తిగా తొలగిపోయినప్పుడే ఆ స్వాతంత్ర్య స్ఫూర్తికి సంపూర్ణ అర్థం లభిస్తుందని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక ధర్మమని అన్నారు.దేశ భవిష్యత్తు పూర్తిగా యువత చేతుల్లోనే ఉందన్న న్యాత నవీన్, యువత రాజకీయాలకు దూరంగా ఉండకుండా ప్రజాసేవలోకి వచ్చి చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.రాజకీయాలు అంటే కేవలం పదవులు అనుభవించడం కాదని, ప్రజల కష్టాల్లో తోడుగా నిలబడే గొప్ప బాధ్యత అని వ్యాఖ్యానించారు. అధికార దాహం కోసం కాకుండా, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే నాయకత్వం నేడు అత్యవసరమని అభిప్రాయపడ్డారు. యువత రాజకీయ రంగంలోకి అడుగుపెడితేనే నూతన ఆలోచనలు, గుణాత్మక మార్పు, బలమైన నాయకత్వం ఉత్పన్నమవుతాయని వివరించారు.



వేములవాడ నియోజకవర్గంలో యువ శక్తిని ఏకం చేస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాసేవే లక్ష్యంగా మరింత బలంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తన సహచరులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు న్యాత నవీన్ భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. తాను ఒక్క పిలుపునిస్తే చాలు సమయంతో పనిలేకుండా నా వెంటే నిలబడే మిత్రులు తనకు కొండంత బలాన్ని ఇస్తారని కొనియాడారు. ప్రజా సమస్యలపై పోరాటమైనా, పార్టీ పిలుపు మేరకు చేపట్టే కార్యక్రమాలైనా ముందుండి నడిపించే సహచరులందరినీ కార్యకర్తలుగా కాకుండా సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తానని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, అంబేద్కర్ రాజ్యాంగ మార్గంలో నడుస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ, యువతను సేవా మార్గంలో నడిపించడమే తమ చరమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు, మిత్రబృందం, స్థానిక నాయకులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసిల్ల లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

గాయత్రి న్యూస్



ప్రజా ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ . ప్రజా ప్రభుత్వం జిల్లాలో 24,174 నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు గుర్తింపు కార్డు మాత్రమే కాదని, పేదలకు గౌరవంతో పాటు ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు ఉపయోగపడే ముఖ్యమైన పత్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారుల ద్వారా పట్టణాలు, గ్రామాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు.పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి నెలా 3,700 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సంపన్నులు తినే సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.

### ఇతర రాష్ట్రాల్లో అమలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రాష్ట్రవ్యాప్తంగా రూ.21,650 కోట్ల మేర ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జిల్లాలో చేనేత, వస్త్ర పరిశ్రమకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతు న్నాయని, మహిళలకు పంపిణీ చేసే చీరల తయారీకి సిరిసిల్ల కేంద్రంగా నిలుస్తోందన్నారు. జిల్లాలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, రైతులు, మహిళలు, నేతన్నలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

### ప్రతి రేషన్ లబ్ధిదారుడికి సన్నబియ్యం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా వచ్చిన జీవించే హక్కు లో భాగంగా రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్నబియ్యం, సరకులు పంపిణీ చేస్తున్నారని వివరించారు. జిల్లాలో మొత్తం 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి మండలానికి ఐదు చొప్పున పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సోమవారం అన్ని మండలాల్లో పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులతో టీ రేషన్ యాప్ లో రేషన్ సరుకులు, రేషన్ దుకాణాలు, స్టాక్ నిలువలు, పూర్తి వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ విద్యాలయాలు, రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గత యాసంగిలో 3 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు కే ఎస్ బీ కుమారి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సమన్యాయం జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం: పొలాస నరేందర్

**- వేములవాడ హమాలీ కార్యాలయం వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ**
**- కొత్త కార్మిక చట్టాలను పారదర్శకంగా అమలు చేయాలి: హమాలీ సంఘం డిమాండ్**
**- కార్మిక కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి**





గాయత్రి న్యూస్
80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ మండల హమాలీ కార్మిక కార్యాలయం వద్ద సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద సంఘటిత, అసంఘటిత కార్మికులకు శ్రమకు తగిన కూలీలు, వేతనాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలంచెల్లిన పాత కార్మిక చట్టాలను పక్కన పెట్టి, ప్రస్తుత కాలానికి అనుగుణంగా కొత్త చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. వాటిని పారదర్శకంగా, పటిష్టంగా మరియు చట్టబద్ధంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. స్వాతంత్ర్య, రాజ్యాంగ ఫలాలు సమాజంలో అట్టడుగున ఉన్న బడుగు, బలహీన వర్గాలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి, అణగారిన సబ్బండ వర్గాలకు సంపూర్ణంగా అందాలని స్పష్టం చేశారు. కార్మిక లోకానికి సామాజిక న్యాయం, సమన్యాయం జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లవుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్మికులకు, వారి కుటుంబాలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం, బీమా వసతితో పాటు నిత్యవసర వస్తువులను అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల్లో హమాలీ సంఘం అధ్యక్షుడు గజ్జెల శేఖర్, సంఘ నాయకులు ముక్కెర స్వామి, బైరి రాజేశం, లింగాపురం పోచమల్లు, గుండం దాస్, పిట్టల భూమయ్య, షురూవు వెంకటేష్, లింగాపురం రాములు, ఏల్పుల రాజయ్య, ఏల్పుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాయత్రి న్యూస్
భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలు అమోఘమైనవని కోనరావుపేట తహసీల్దార్ వరలక్ష్మి కొనియాడారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా తహసీల్దార్ వరలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సిబ్బందికి, కార్యక్రమానికి హాజరైన ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు చూపిన బాటలో నడుస్తూ, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రాంతీయ అభివృద్ధికి కృషి చేయడమే మన మహనీయులకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బావుసాయిపేటలో వర్షపు వరదకు కొట్టుకుపోయిన రహదారి..

**- విద్యార్థులు, పల్లె ప్రజలకు తప్పని ప్రయాణ తిప్పలు**
**- నిలిచిపోయిన బస్సులు: స్కూలు పిల్లల ఇబ్బందులపై తక్షణమే స్పందించిన సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా**
**- తాత్కాలికంగా మట్టి పోయించి రాకపోకల పునరుద్ధరణ: త్వరలోనే శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కృషి**

గాయత్రి న్యూస్
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొనరావుపేట మండలం బావుసాయిపేట మరియు వెంకట్రావుపేట గ్రామాల మధ్య గల రహదారి వరద ఉధృతికి దెబ్బతిని తీవ్రంగా పాడైంది. రోడ్డు గుంతలమయమై దెబ్బతినడంతో ఆ దారి గుండా స్కూల్ బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీనివల్ల ప్రతిరోజూ బడులకు వెళ్లే పాఠశాల పిల్లలతో పాటు, మండల కేంద్రానికి వెళ్లే గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన బావుసాయిపేట గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా వెంటనే స్పందించారు. విద్యార్థులు, ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించేందుకు తక్షణమే మట్టి ట్రాక్టర్లను తెప్పించి, దెబ్బతిన్న రహదారిపై మట్టి పోయించి చదును చేయించారు. రహదారిని పునరుద్ధరించడంతో స్కూల్ బస్సులు మరియు ఇతర వాహనాల రాకపోకలు సుగమమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ... "వర్షాల వల్ల రోడ్డు దెబ్బతిని స్కూల్ పిల్లలు పాఠశాలలకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే తాత్కాలికంగా మట్టి పోయించి రహదారిని చదును చేయించాం. విద్యార్థుల చదువుకు, గ్రామస్తుల ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నాం. త్వరలోనే ఈ రహదారికి శాశ్వత



పరిష్కారం చూపేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. ప్రజల మరియు పిల్లల ఇబ్బందులను గుర్తించి తక్షణమే స్పందించి రహదారికి మరమ్మతులు చేయించిన సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషాకు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రావణమాసంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: ప్రభుత్వ విప్




గాయత్రి న్యూస్
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తివాచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం డీఈవో నవీన్ కుమార్, ఎమ్మెల్యే గారికి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. తదనంతరం ఆలయ మండపంలో డీఈవో నవీన్ కుమార్, ఏఈఓ మహేష్, ఆ పర్యవేక్షకులు నరేందర్ సీనియర్ అసిస్టెంట్ వంశీ శర్మ, ఆలయ అర్చకులతో కలిసి సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారు, శ్రావణమాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు మెరుగైన సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# ఆర్ఎంపీ డాక్టర్ బలవన్మరణం.. పారాక్వాట్ తాగి మృతి



గాయత్రి న్యూస్
కరీంనగర్ జిల్లా మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. చెడు అలవాట్ల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఓ ఆర్ఎంపీ వైద్యుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేగురుపల్లికి చెందిన మండల సంతోష్‌రెడ్డి (47) ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు మద్యం తదితర వ్యసనాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన సంతోష్‌రెడ్డి ఆగస్టు 13న మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లోనే పారాక్వాట్ విషం సేవించారు. కొద్దిసేపటికే తీవ్ర కడుపునొప్పి రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో అదే రోజు సాయంత్రం 6:26 గంటలకు మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి భార్య మండల లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆగస్టు 14న ఉదయం మానకొండూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం.. విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



గాయత్రి న్యూస్
సమాజ సేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శనివారం రోజున శాభాష్ పల్లి లో ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం లో విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్సిల్లు, పెన్నులు, అందజేసి వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా సర్పంచ్ ఏ.టి యాదవ్,ఉప సర్పంచ్ పండుగ శ్రీనివాస్,వార్డ్ మెంబర్స్,ప్రధానోపాధ్యాయుడు సునీల్,ఉపాధ్యాయురాలు రమాదేవి ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏద్దండి రాజు, ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబు రావు, ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్,వేముల సతీష్,దర్శనాల సాయి,సంద్రగిరి రమేష్,అల్లాడి శివసాయి,హరి ప్రసాద్, గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆనందంగా విద్యా సామగ్రిని స్వీకరించగా, ట్రస్ట్ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు కొనియాడారు.

# స్వాతంత్ర దినోత్సవ జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్వో ఫారుక్



గాయత్రి న్యూస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఫారుక్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో లచ్చాలు, పోలీస్ స్టేషన్లో ఎస్సై జ్యోతి, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎం ఏ ఓ అనూష, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆఫీజ, మండల విద్య అధికారి కార్యాలయంలో ఎంఈఓ, ముస్తాబాద్ గ్రామపంచాయతీలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, రాజీవ్ గాంధీ విగ్రహం ముందర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, వివేకానంద విగ్రహం ముందర బిజెపి పట్టణ అధ్యక్షులు, పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు కుల సంఘాలు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80 వసంతంలోనికి అడుగుపెడుతున్న సందర్భంలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు పాఠశాలల చిన్నారుల వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి అలాగే విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక మండల ప్రధాన కూడలిలో కార్యక్రమాలు నిర్వహించారు

**GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/26/A3646 .. Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.